కొనసాగుతున్న ప్రజాపాలన


ఘన్‌పూర్‌లో మాట్లాడుతున్న డీపీవో శ్రీనివాస్‌రావు


ఇబ్రహీంపేట్‌లో దరఖాస్తులు స్వీకరిస్తున్న ఆర్డీవో భుజంగ్‌రావు

సాక్షి, నెట్‌వర్క్ : ఆరుగ్యారంటీల అమలు కోసం చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమం జిల్లాలో కొనసాగుతోంది. శనివారం పలు గ్రామాల్లో అధికారులు గ్రామసభలు నిర్వహించి దరఖాస్తులు స్వీకరించారు. ఆయా గ్రామాల్లో గ్రామసభలను ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పరిశీలించారు. మాచారెడ్డి మండలం ఘన్‌పూర్‌లో డీపీవో శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ దరఖాస్తుదారులకు ఇబ్బందులు కల్గకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఎల్లారెడ్డి మండలంలో స్పెషల్ ఆఫీసర్ వీరాస్వామి మాట్లాడుతూ ప్రతిఒక్కరు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఎల్లారెడ్డి ఆర్డీవో మన్నె ప్రభాకర్ నాగిరెడ్డిపేట, లింగపేట మండలాల్లో పర్యటించారు. దరఖాస్తు ఫారాల కొరత లేదని తెలిపారు. బాన్సువాడ మండలంలోని ఇబ్రహీంపేట, బీర్కూర్ మండలం బరంగేడ్గిలో ఆర్డీవో భుజంగ్‌రావు దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను పరిశీలించారు.


లింగంపల్లికలాన్‌లో..


పర్మళ్లలో..


ఎల్లారెడ్డి మండలం ఆజామాబాద్‌లో..


జంగంపల్లిలో..


క్యాసంపల్లిలో..


మైలారంలో..


కేంరాజ్‌కల్లాలిలో..


దన్నూర్‌లో..


పొందుర్తిలో..

బడి బయటి పిల్లల గుర్తింపు

లింగంపేట : మండలంలోని పొల్కంపేట, ముస్తాపూర్ గ్రామ శివారులో ఇటుక బట్టీలలో పని చేసే కూలీల పిల్లల చదువును ఆపవద్దని వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించి చిన్నారులను బడిలో చేర్పించినట్లు సీఆర్పీలు తెలిపారు. సదరు విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, ఉచిత విద్య, పాఠ్యపుస్తకాలు, దుస్తులు ఇవ్వనున్నట్లు తెలిపారు. పిల్లలను దగ్గరలో ఉన్న పాఠశాలల్లో చేర్పించామన్నారు. ఇటు బట్టీల పిల్లల కోసం వర్క్‌సైట్ పాఠశాలను ఏర్పాటు చేస్తామన్నారు. విజయ్, సత్యనారాయణ, సంజీవ్, సంగాగౌడ్ పాల్గొన్నారు.


బడి బయట పిల్లలను గుర్తించిన అధికారులు

క్యాలెండర్ ఆవిష్కరణ

బీబీపేట : బీబీపేటలో ఛత్రపతి శివాజీ ఫౌండేషన్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను శనివారం ఆవిష్కరించారు. ఫౌండేషన్ వ్యవస్థాపకుడు పెరమాండ్ల, సభ్యులు పాల్గొన్నారు.



కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ



నిజాంసాగర్: మండలంలోని లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి చెక్కులను గోర్గల్ గ్రామంలో శనివారం ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు పంపిణీ చేశారు. గోర్గల్‌లో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. దరఖాస్తుల స్వీకరణను పరిశీలించారు. అనంతరం 70 మందికి కల్యాణ లక్ష్మి చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జయప్రదీప్, మల్లికార్జున్, రవీందర్‌రెడ్డి, ప్రజా పండరి, ఆకాశ్, బాల్‌సాయిలు, లోక్యానాయక్, సవాయిసింగ్, భూమాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రాములోరి అక్షింతల శోభాయాత్ర


తాడ్వాయిలో అక్షింతలతో భక్తులు


నిజాంసాగర్‌లో భక్తుల శోభాయాత్ర


లింగంపేటలో..

సాక్షి, నెట్‌వర్క్ : అయోధ్య శ్రీరాముడి అక్షింతల శోభాయాత్ర శనివారం జిల్లాలోని పలు గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. రాముడి పాదాల చెంత పూజలు చేయబడిన అక్షింతలు ఆయా గ్రామాలకు చేరుకోగా ప్రత్యేక పూజలు చేసి, ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా పలు గ్రామాల్లో సీతారాముల వేషధారణలో చిన్నారులు ఆకట్టుకున్నారు. ఇంటింటికి ఈ అక్షింతలను పంపిణీ చేస్తామని హిందూ సంఘాల నాయకులు తెలిపారు.

కామారెడ్డిలో శోభాయాత్రను గుడిమెట్ మహాదేవా మఠం పీఠాధిపతి మహదేవ్ మరాజ్ అన్నారు. ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు భగవద్గీత చదవాలని సూచించారు.


కామారెడ్డిలో..


దేశాయిపేట్‌లో ర్యాలీలో పాల్గొన్న భక్తులు


బీబీపేటలో సీతారాముల వేషధారణలో చిన్నారులు,


లింగంపేటలో..

రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలి

రాజంపేట : రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని రజక సంఘం రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక అన్నారు. రాజంపేటలో శనివారం తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి జిల్లా అధ్యక్షుడు మచ్చర్ల శ్రీకాంత్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. దేశంలో ఒకే కులానికి భిన్న రిజర్వేషన్‌లు ఉండటంతో ఆర్థిక అసమానతలు ఉన్నాయన్నారు. చంద్రం, స్వామి, తదితరులు పాల్గొన్నారు.



పాఠశాలల్లో న్యూ ఇయర్ వేడుకలు

నిజాంసాగర్ : నిజాంసాగర్, మహమ్మద్ నగర్ మండలాల్లోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో శనివారం న్యూ ఇయర్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. నిజాంసాగర్‌లోని ఐసీడీఎస్ సెక్టార్ సమావేశంలో అంగన్‌వాడీ టీచర్లు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.



ఆధార్ కేంద్రం వద్ద అవస్థలు



ఎల్లారెడ్డి : ఎల్లారెడ్డి పట్టణంలోని బీఎస్ఎన్ఎల్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన ఆధార్ కేంద్రంలో సిబ్బంది సమయ పాలన పాటించడం లేదు. దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. శనివారం ఉదయం 11.30 దాటిన సిబ్బంది రాక పోవడంతో ఉదయం నుంచి ఆధార్ కేంద్రం వద్ద నిలబడ్డ జనాలు అసహనం వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులు స్పందించి ఆధార్ కేంద్రం సిబ్బంది సమయ పాలన పాటించేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

అర్హులైన కుటుంబాలు దరఖాస్తు చేసుకోవాలి

కామారెడ్డి రూరల్ : ఆరు గ్యారంటీల కోసం అర్హత ఉన్న కుటుంబాలు దరఖాస్తు చేసుకోనేలా చూడాలని కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. శనివారం కామారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని దేవునిపల్లి, లింగాపూర్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన ప్రజాపాలనలో దరఖాస్తు స్వీకరణ కేంద్రాలను ఆయన పరిశీలించారు. కుటుంబ సభ్యులు ఎవరైనా ఆధార్, రేషన్ కార్డు చూపించి, దరఖాస్తు ఫారం తీసుకొని నింపి ఇవ్వాలని తెలిపారు. ఎంపీడీవోలు గ్రామ పంచాయతీల వారీగా దరఖాస్తు ఫారాలు అందజేయాలని చెప్పారు. దరఖాస్తు చేసుకునేందుకు వచ్చే ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అధికారులను సూచించారు. కౌన్సిలర్ కాసర్ల శ్రీనివాస్, తమున్సిపల్, మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.


లింగాపూర్‌లో దరఖాస్తుదారులతో మాట్లాడుతున్న కలెక్టర్ జితేష్ వి పాటిల్

తాడ్వాయి: తాడ్వాయి మండలంలోని కృష్ణాజీవాడిలో ప్రజాపాలన కార్యక్రమాన్ని కలెక్టర్ జితేష్ వి పాటిల్ తనిఖీ చేశారు. దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి తప్పులు లేకుండా నింపాలని సూచించరు. డబ్బులు తీసుకొని దరఖాస్తుల ఫారాలను అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎంపీడీవో రాజ్‌వీర్, తహసీల్దార్ సునిత, సర్పంచ్ భూషణం పాల్గొన్నారు.

బస్టాండ్ ఎదుట విద్యార్థుల ధర్నా


కామారెడ్డి ఆర్టీసీ బస్టాండ్ ఎదుట ధర్నా చేస్తున్న విద్యార్థులు

- అధికారులతో ఏబీవీపీ నాయకుల వాగ్వాదం

కామారెడ్డి టౌన్: విద్యార్థులకు సరిపడా బస్సులను నడపాలని ఏబీవీపీ ఆధ్వర్యంలో శనివారం కామారెడ్డి ఆర్టీసి డిపో ఎదుట విద్యార్థులు ధర్నా నిర్వహించారు. ఆర్టీసీ డీఎం ఇందిరాతో వాగ్వాదానికి దిగారు. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మనోజ్ మాట్లాడుతూ మహాలక్ష్మి పథకం నేపథ్యంలో ఉదయం సాయంత్రం స్కూల్, కళాశాల విద్యార్థుల కోసం సరిపడా బస్సులు ఉండడం లేవన్నారు. మహిళల రద్దీతో విద్యార్థులకు స్థలం లేక సమయానికి విద్యాసంస్థలకు వెళ్లలేక పోతున్నారని వివరించారు. తెలంగాణ యూనివర్సిటీ పరిధిలో జరిగిన పరీక్షలకు రెండు రోజుల క్రితం 20 మంది విద్యార్థులు బస్సులు లేకపోవడంతో జిల్లా కేంద్రంలోని పరీక్ష కేంద్రాలకు చేరుకోలేక పరీక్ష రాయలేదన్నారు. విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడొద్దన్నారు. విద్యార్థుల కోసం ప్రత్యేక బస్సులను నడపాలని డీఎంకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కృష్ణ, నగర కార్యదర్శి చరణ్, నాయకులు ఖలీల్, ప్రత్యూష, సంజయ్, వెంకటేశ్, నవీన్, వైష్ణవి, నిఖిత, అల్తాఫ్, వినయ్, సిద్ధు, భరత్, లిఖిత్, రాకేశ్ తదితరులు పాల్గొన్నారు.

బస్సులు నడపాలని రాస్తారోకో

బాన్సువాడ: ఆర్టీసీ బస్సులను సమయానుకులంగా నడపాలని డిమాండ్ చేస్తూ శనివారం బాన్సువాడలో ఏబీవీపీ ఆధ్వర్యంలో రాస్తారోకో చేపట్టారు. ఏబీవీపీ జిల్లా కన్వీనర్ శ్రీకాంత్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకంతో బస్సుల్లో ప్రయాణికులతో రద్దీ పెరిగిందన్నారు. దీంతో విద్యార్థులు పాఠశాలలకు, కళాశాలలకు వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు సకాలంలో కళాశాలలకు చేరుకోలేక పోతున్నారని చెప్పారు. ఉదయం, సాయంత్రం వేళల్లో విద్యార్థులకు అనుకూలంగా బస్సులను నడపాలని డిమాండ్ చేశారు. హనుతేజ్, జశ్వంత్, ఆనంద్, అరవింద్, నగేష్, అభిషేక్, సిద్ధు, అజయ్, అనిల్ పాల్గొన్నారు.


బాన్సువాడలో రాస్తారోకో చేస్తున్న ఏబీవీపీ నాయకులు, విద్యార్థులు

ఆధ్యాత్మికం..

ఘనంగా అయ్యప్ప పడిపూజ



మద్నూర్/నిజాంసాగర్ : మద్నూర్, నిజాంసాగర్‌లో శనివారం అయ్యప పడిపూజ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్వాములకు భిక్ష ఏర్పాటు చేశారు. గురుస్వాములు సంగమేశ్వర్‌గౌడ్, అమర్‌సింగ్, దిలీప్‌రెడ్డి, రమేష్, శివస్వామి, మహేందర్ తదితరులు ఉన్నారు.

అంజన్న ఆలయంలో భక్తుల సందడి



మద్నూర్ : మండలంలోని సలాబత్‌పూర్ హనుమాన్ ఆలయంలో శనివారం భక్తులతో సందడిగా మారింది. భక్తులు తరలివచ్చి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు విజయ్, అరవింద్, శైలేంద్ర మహరాజ్ తీర్థప్రసాదాలను అందించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.

26 క్వింటాళ్ల బియ్యం విరాళం

మద్నూర్: మండల కేంద్రానికి చెందిన పలువురు భక్తులు శబరిమలలో అయ్యప్పస్వామి ఆలయానికి 26 క్వింటాళ్ల బియ్యాన్ని అందించారు. శనివారం భక్తులు అందించిన బియ్యాన్ని శబరిమలలో భక్తుల కోసం ఏర్పాటు చేసిన అన్నదాన సత్రానికి తరలించినట్లు హన్మండ్లు స్వామి, డిష్ రాజు తెలిపారు. ప్రతి సంవత్సరం ఈ ప్రాంతం నుంచి భక్తులు అందించిన బియ్యం, పప్పు దినుసులను శబరిమలకు లారీలో పంపిస్తున్నట్లు చెప్పారు.


బియ్యం లారీ వద్ద స్వాములు

క్లుప్తంగా

పంటల పరిశీలన



సదాశివనగర్ : మండలంలోని అడ్లూర్ ఎల్లారెడ్డిలో బక్కన్నగారి భాస్కర్, ఎల్లేష్ సాగు చేస్తున్న టమాట పంటను ఉద్యానవన శాఖ అధికారి లోకేష్ పరిశీలించారు. రైతులకు కూరగాయల సాగుపై సలహాలు, సూచనలు చేశారు. విండో చైర్మన్ మర్రి సదాశివరెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ ఆకుల సిద్దిరాములు, కుమ్మరి రాజయ్య, శ్రీపాల్‌రెడ్డి, ఎల్లేశ్, శంకర్ పాల్గొన్నారు.

పీహెచ్‌సీలో బోరుబావి తవ్వకం



నాగిరెడ్డిపేట: నాగిరెడ్డిపేటలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం(పీహెచ్‌సీ) ఆవరణలో శనివారం జిల్లా పరిషత్ నిధులతో బోరుబావి తవ్వకం పనులను స్థానిక జెడ్పీటీసీ మనోహర్‌రెడ్డి, నాగిరెడ్డిపేట, గోపాల్‌పేట సర్పంచ్‌లతో కలిసి ప్రారంభించారు. పీహెచ్‌సీకి వచ్చే రోగులతో పాటు వైద్యసిబ్బందికి తాగడానికి నీళ్లలేక ఇబ్బందులుడుతున్నారని తన దృష్టికి రావడంతో రూ.లక్షా25వేల జెడ్పీ నిధులతో బోరుతవ్వకం చేపట్టినట్లు జెడ్పీటీసీ తెలిపారు. సర్పంచ్‌లు కిచ్చయ్యగారి సునీతరెడ్డి, వంజరి సునీత, పీహెచ్‌సీ డాక్టర్ సృజన్, మాల్తుమ్మెద సొసైటీ డైరెక్టర్ వంశీగౌడ్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఫొటో లేకుండా ఫ్లెక్సీ ఏర్పాటు తగదు



భిక్కనూరు: మండలంలోని జంగంపల్లిలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణరెడ్డి ఫొటోను పెట్టకుండా మాజీ మంత్రి షబ్బీర్ అలీ ఫొటో పెట్టడం సరికాదని బీజేపీ నేతలు అన్నారు. శనివారం జంగంపల్లిలో నాయకులు మాట్లాడారు. ప్రొటోకాలు పాటించక పోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ నేతలు అత్తెల్లి తిరుమల్, మీసాల ప్రవీణ్‌గౌడ్, వెంకట్, పావని మోహన్‌రెడ్డి, నీల చంద్రం, హరిరాము, ఉపసర్పంచ్ భాస్కర్ పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ



నస్రుల్లాబాద్: నస్రుల్లాబాద్‌లో గల ప్రధాన రహదారిపై శనివారం పోలీసులు వాహనాల తనిఖీ నిర్వహించారు. నిబంధనలు పాటించని వాహనదారులకు జరిమానా వేశారు. పెండింగ్ చలాన్లు చెల్లించాలన్నారు.

ఆర్టీసీ డ్రైవర్‌కు సన్మానం



కామారెడ్డి టౌన్: చాకచాక్యంగా వ్యవహరించి ప్రయాణికుల ప్రాణాలు కాపాడిన ఆర్టీసీ డ్రైవర్ యాదగిరిని ఆర్ఎం జానీరెడ్డి శనివారం సన్మానించారు. ఈ నెల 27న ఉగ్రవాయి వద్ద పొగమంచు కారణంగా ఎదురుగా వస్తున్న వాహనం కనిపించని సమయంలోనూ డ్రైవర్ సడన్ బ్రేక్ వేసి ప్రమాదాన్ని తప్పించాడు. ఆయను ఆర్ఎం అభినందించారు. డీఎం ఇందిర, అధికారులు పాల్గొన్నారు.

పింఛన్ల పంపిణీ పరిశీలన



దోమకొండ: మండల కేంద్రంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని శనివారం జెడ్పీటీసీ తీగల తిర్మల్‌గౌడ్ పరిశీలించారు. ప్రభుత్వం ఆలస్యంగా పింఛన్ నిధులు విడుదల చేసినా లబ్ధిదారులకు ఇబ్బందులు కలుగకుండా పంపిణీ చేశారని ఆయన పేర్కొన్నారు. స్థానిక ఆనంద్ భవన్‌లో పింఛన్లు పంపిణీ చేయగా, లబ్ధిదారులకు తాగునీటి వసతిని గడీకోట ట్రస్టు తరపున ఏర్పాటు చేశారు.

ఆర్థిక సహాయం

పిట్లం : పిట్లం హరిజనవాడకు చెందిన అత్మకూరి రవికుమార్ మృతి చెందారు. పేద కుటుంబం కావడంతో ఆయన అంత్యక్రియలకు కాంగ్రెస్ నాయకుడు బోడ్ల రాజు రూ.పది వేల ఆర్థిక సాయం చేశారు. రామకృష్ణారెడ్డి, వెంకట్‌రెడ్డి, గంగారం,సంజీవ్,రాజు,బాలు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

నిజాంసాగర్: బిచ్కుంద మండలం వాజిద్ నగర్, గుండెనెమిలి, నిజాంసాగర్ మండలంలోని పలు గ్రామాలకు చెందిన నాయకులు శనివారం కాంగ్రెస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.